ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ మంగళవారం 07-10-2025 సంపుటి : 1 సంచిక :113 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## గాజాకు చివరి హెచ్చరికలు జారీ చేసిన ట్రంప్

ఆలస్యమైతే భారీ రక్తపాతం తప్పదని తీవ్ర వ్యాఖ్యలు

ఈజిప్టులో ఇజ్రాయెల్, హమాస్ మధ్య కీలక చర్చలు



ఇజ్రాయెల్, గాజాల మధ్య శాంతి నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీ రోల్ ప్లే చేస్తున్న విషయం తెలిసిందే.ఇందులో భాగంగా హమాస్‌కు 20 సూచనలతో మిగతా 2లో

## మంచులో చిక్కుకున్నవెయ్యి మంది

ఎవరెస్ట్ పై మంచు తుపాను బీభత్సం సృష్టించింది. సుమారు వెయ్యి మంది పర్వతారోహకులు చిక్కుకుపోయారు.



ఎవరెస్ట్ పై మంచు తుపాను బీభత్సం సృష్టించింది. సుమారు వెయ్యి మంది పర్వతారోహకులు చిక్కుకుపోయారు.వీరిని రక్షించేందుకు స్థానికులతో కలిసి అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. టిబెట్ ఎవరెస్ట్ పర్వతం తూర్పువాలు వైపు సాయంత్రం నుంచి మిగతా 2లో

## ఆటో డ్రైవర్లకు చంద్రబాబు చేసింది
# ఘరానా మోసం

ఆటో డ్రైవర్ల సేవలో పథకంపై చంద్రబాబు సర్కారు మోసం చేసిందన్న షర్మిల

కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

13 లక్షల మందికి హామీ ఇచ్చి, 2.90 లక్షల మందికే పరిమితం చేశారని ఆరోపణ

గత వైసీపీ ప్రభుత్వానికి, ఇప్పటి టీడీపీకి ఈ విషయంలో తేడా లేదని వ్యాఖ్య

డ్రైవర్లందరి ఖాతాల్లో రూ.15 వేలు జమ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్

ట్యాక్సీ, భారీ వాహన డ్రైవర్లకూ పథకాన్ని వర్తింపజేయాలని సూచన



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు, ప్రస్తుత అమలుకు పొంతన లేదని, ఇది డ్రైవర్లను ఘోరంగా మోసం చేయడమేనని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలోని డ్రైవర్ సోదరులకు మసిపూసి మారేడుకాయ చేశారని మండిపడ్డారు.' 'చంద్రబాబుగారి హామీలు బారెడు.. వాటి అమలు మాత్రం మూరెడు. మిగతా 2లో

రొయ్యల పరిశ్రమ కోసం కోల్డ్ చైన్ రంగంలో పెట్టుబడులకు పిలుపు

విశాఖ, కాకినాడ, తిరుపతి మార్గాల్లో మెగా ఇండస్ట్రియల్ పార్కుల అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక, లాజిస్టిక్స్ రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముంబైలో పర్యటిస్తున్నారు.

ఈ పర్యటనలో భాగంగా, ఆయన గ్లోబల్ రియల్ ఎస్టేట్ దిగ్గజం ఈఎస్ఆర్ గ్రూప్ ప్రతినిధులతో సమావేశమయ్యారు.

రాష్ట్రంలో పారిశ్రామిక పార్కుల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారిని ఆహ్వానించారు.

ముంబైలోని తాజ్ ల్యాండ్స్ హోటల్‌లో జరిగిన ఈ భేటీలో ఈఎస్ఆర్ గ్రూప్ ఇండియా ఇన్వెస్ట్‌మెంట్స్ హెడ్ సాదత్ షా, లీజింగ్ డైరెక్టర్ ప్రకృత్ మెహతా పాల్గొన్నారు.

ఏపీలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను లోకేశ్ వారికి వివరించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆమోదించిన 'ప్లగ్ అండ్ ప్లే ఇండస్ట్రియల్ పార్క్స్ పాలసీ 4.0' పెట్టుబడిదారులకు ఎంతో అనుకూలంగా ఉందని తెలిపారు.


## పారిశ్రామిక పార్కుల అభివృద్ధిలో
# భాగస్వాములు కండి

ముంబైలో కొనసాగుతున్న మంత్రి నారా లోకేశ్ పర్యటన

ఈఎస్ఆర్ గ్రూప్ ప్రతినిధులతో భేటీ

ట్రాఫిగురా సీఈవోకు ఏపీలో ఉన్న అవకాశాలను వివరించిన లోకేశ్

పోర్టుల వద్ద భారీ లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుకు ప్రతిపాదన



దేశంలోనే 70 శాతం రొయ్యల ఉత్పత్తి ఏపీలోనే జరుగుతున్నందున, కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడులకు మంచి అవకాశాలు ఉన్నాయని ఆయన నొక్కి చెప్పారు. సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల కోసం కంటైనర్ ఫ్రైట్ స్టేషన్లు, గిడ్డంగుల నిర్మాణంలో కూడా పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి చేశారు

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక, లాజిస్టిక్స్ రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముంబైలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా, ఆయన గ్లోబల్ రియల్ ఎస్టేట్ దిగ్గజం ఈఎస్ఆర్ గ్రూప్ ప్రతినిధులతో సమావేశ మయ్యారు. రాష్ట్రంలో పారిశ్రామిక పార్కుల అభివృద్ధిలో మిగతా 2లో

## శ్రాద్ధకర్మల రోజు వేద ఆశీర్వచనమా?



- శ్రీవేంకటేశ్వర స్వామికి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తీరని ద్రోహం చేస్తున్నారని.. ఎప్పుడు ఎలా ఉండాలో తెలియక ఆలయ మర్యాదలను మంటలో కలుపుతున్నారని వైఎస్సార్‌సీపీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.
- టీటీడీ అదనపు జేఈవో వెంకయ్య చౌదరి తండ్రి చలమయ్య పెద్దకర్మకు వెళ్లి బీఆర్ నాయుడు పరామర్శించిన తీరు.. తీవ్ర విమర్శలకు దారి తీసింది. మిగతా 2లో

## రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటాం



- కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్ లో కిలో టమాటా రూపాయే పలకడంతో రైతులు వాటిని నేలపాలు చేశారు.తాము తీవ్రంగా నష్టపోయాని ఆవేదన వ్యక్తం చేశారు.
- ఈ విషయం ప్రభుత్వానికి తెలియడంతో స్పందించింది. టమోటా ధరలపై మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.

కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్ లో కిలో టమాటా రూపాయే పలకడంతో మిగతా 2లో

## నేను ఓడిపోయినప్పుడు ఆయన నాకు అండగా నిలబడ్డారు

జనసేన సిద్ధాంతాలకు గౌడ బలమైన మద్దతుదారుడు

కర్ణాటకలో జస్టిస్ గోపాల గౌడ అమృత మహోత్సవం

వేడుకలకు హాజరైన పవన్ కల్యాణ్

రాజకీయాల్లో ఓడినప్పుడు తన భుజం తట్టి ధైర్యం చెప్పారని వెల్లడి



రాజకీయాల్లోకి వచ్చి తొలి ప్రయత్నంలో ఓడిపోయినప్పుడు, మిగతా 2లో

## తలదించుకుంటా..
# నేరాలపై లెక్కలు తేల్చండి

సంక్షేమం.. అభివృద్ధే వైఎస్సార్‌సీపీ అజెండా

కూటమి ఏడాదిన్నర పాలనలోనే హత్యలు, అత్యాచారాలు పెరిగాయన్న బొత్స

కూటమి ప్రభుత్వానికి జగన్ ఫోబియా పట్టుకుందని ఎద్దేవా

అశోక్ గజపతిరాజుకు అహంకారం ఎక్కువ అని విమర్శ



రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో మిగతా 2లో

## కాంగ్రెస్ పాలనతో విసిగిన జనం



- బాకీ కార్డుతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలి
- కాంగ్రెస్ బాకీ కార్డుతో ప్రభుత్వాన్ని నిలదీయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు సూచించారు.
- వనపర్తి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలపై పెద్దమందడి బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో రిజర్వేషన్ లేకపోవడం వల్ల తెలంగాణ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ఉదాసీనత, నిర్లక్ష్యం కారణంగా ఈ ఏడాది పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో తెలంగాణ విద్యార్థులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని తెలిపారు.

పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే మేనేజ్‌మెంట్ కోటా సీట్లలో 85 శాతం స్థానిక విద్యార్థులకే రిజర్వేషన్ కల్పిస్తూ, కేవలం 15 శాతం సీట్లు మాత్రమే నాన్ లోకల్ విద్యార్థులకు కేటాయించిందని హరీశ్‌రావు పేర్కొన్నారు

మేనేజ్మెంట్ కోటా సీట్లలో స్థానిక రిజర్వేషన్ కల్పించకపోవడం వల్ల వందలాది తెలంగాణ విద్యార్థులు పీజీ సీట్లు కోల్పోతున్నారని పేర్కొన్నారు.


## అలా కొనసాగిస్తే.. శాశ్వతంగా కోల్పోవడానికి
# రెడీగా ఉండాల్సిందే

వరద బాధితులకు సాయమేదీ?

ముఖ్యమంత్రి పర్యటించినా నయా పైసా సహాయం అందలేదు

కేంద్రం నుంచి నిధులు తేలేకపోతున్నారు

పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో రిజర్వేషన్ లేకపోవడం వల్ల తెలంగాణ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీమంత్రి, సిద్దిపేట మిగతా 2లో



తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీకి 100 సీట్లు ఖాయమన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. ఓపికతో పని చేస్తే మన ప్రభుత్వమే వస్తుందంటూ కార్యకర్తలకు హితబోధ చేశారు.రాష్ట్రంలో ఇప్పటికే ప్రజలకు స్పష్టత వచ్చిందన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు శుభపరిణామం



- బీసీ రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట దక్కింది.
- ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు స్పందిస్తున్నారు.

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట దక్కింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు స్పందిస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు శుభపరిణామం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నట్టు తెలిపారు.టీపీసీసీ అధ్యక్షుడు మిగతా 2లో

## గాజాకు చివరి హెచ్చరికలు జారీ చేసిన ట్రంప్

కూడి శాంతి ప్రణాళికను ట్రంప్ రూపొందించారు. ఈ శాంతి ప్రణాళిక కు అంగీకరించకుంటే హమాస్ తీవ్ర పరిణామం ఎదుర్కొవాల్సి వస్తుందని ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. తాజగా.. హమాస్ కు ట్రంప్ చివరి హెచ్చరికలు జారీ చేశారు. హమాస్ త్వరలో శాంతి ఒప్పందానికి అంగీకరించకపోతే, భారీ రక్తపాతం జరగవచ్చని హెచ్చరించారు. సోమవారం ఈజిప్టులోని కైరోలో జరగనున్న శాంతి చర్చలకు ముందు ట్రంప్ నుంచి వ్యాఖ్యలు రావడంతో అంతా ఆశ్చర్యపోయారు.అలాగే ఇజ్రాయెల్, హమాస్ , ఇతర అరబ్ మధ్యవర్తుల మధ్య పరోక్ష చర్చలు చాలా సానుకూలంగా జరిగాయని అమెరికా అధ్యక్షుడు వెల్లడించారు. తన ప్రతిపాదిత శాంతి ఒప్పందం యొక్క మొదటి దశ ఈ వారం పూర్తవుతుందని కూడా ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో.. డొనాల్డ్ ట్రంప్ ఇలా రాశారు, "ఈ వారాంతంలో, మేము హమాస్, ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలతో చాలా సానుకూల చర్చలు జరిపాము. ఈ చర్చలు చాలా విజయవంతమయ్యాయి. తుది వివరాలను రూపొందించడానికి, వాటిని స్పష్టం చేయడానికి సాంకేతిక బృందాలు సోమవారం ఈజిప్టులో మళ్ళీ సమావేశమవుతాయని ట్రంప్ తన ట్వీట్ లో రాసుకొచ్చారు.గాజా శాంతి ప్రణాళిక విషయంలో వెంటనే ఒక నిర్ణయానికి రాకపోతే భారీ రక్తపాతం చూడాల్సి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్, హమాస్‌లను తీవ్రంగా హెచ్చరించారు. ఈజిప్టు వేదికగా ఇరు పక్షాల మధ్య కీలక చర్చలు జరగనున్న నేపథ్యంలో, ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. శాంతి ఒప్పందంపై వేగంగా ముందుకు సాగాలని ఆయన ఇరు వర్గాలకు విజ్ఞప్తి చేశారు."ఈ శతాబ్దాల నాటి సంఘర్షణను నేను నిశితంగా గమనిస్తున్నాను. సమయం చాలా విలువైంది. లేదంటే, ఎవరూ కోరుకోని భారీ రక్తపాతం జరుగుతుంది. అందరూ వేగంగా కదలాలని నేను కోరుతున్నాను" అని ట్రంప్ తన పోస్టులో స్పష్టం చేశారు.

## మంచులో చిక్కుకున్నవెయ్యి మంది

దట్టంగా మంచు కురుస్తోంది.అది మంచు తుపానుగా మారింది. దీంతో దాదాపు వెయ్యి మంది క్యాంప్ సైట్ల వద్ద చిక్కుకుపోయారు వారిని కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు 350 మందిని రక్షించారు. ఎవరెస్ట్ పైకి వెళ్లే మార్గాల్లో భారీగా మంచు చరియలు పడిదారులు మూసుకుపోయాయి. దీంతో వాటిని తొలగించేందుకు వందలాది మంది స్థానికులు, రెస్క్యూ సిబ్బంది శ్రమిస్తున్నాడు.'మరోవైపు, నేపాల్లో కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసించే మెరుపు వరదలు, కొండచరియలు విరిగిపడటం కారణంగా ఇప్పటివరకు 52 మంది ప్రాణాలు కోల్పోయారు.

## శ్రార్ధకర్మల రోజు వేద ఆశీర్వచనమా?

శ్రీవేంకటేశ్వర స్వామికి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తీరని ద్రోహం చేస్తున్నారని.. ఎప్పుడు ఎలా ఉండాలో తెలియక ఆలయ మర్యాదలను మంటలో కలుపుతున్నారని వైఎస్సార్‌సీపీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.టీటీడీ అదనపు జేఈవో వెంకయ్య చౌదరి తండ్రి చలమయ్య పెద్దకర్మకు వెళ్లి బీఆర్ నాయుడు పరామర్శించిన తీరు.. తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఈ పరిణామంపై సోమవారం తిరుపతిలో భూమన మీడియాతో మాట్లాడుతూ.."బీఆర్ నాయుడి మీద నాకు వ్యక్తిగతంగా ఎలాంటి ద్వేషం లేదు. కానీ, ఆయన ప్రవర్తన చాలా అభ్యంతరకంగా ఉంటోంది. పవిత్ర భాగవత వస్త్రాన్ని కర్మ రోజు వెంకయ్య చౌదరికి కప్పారు. పరివట్టం కట్టి, లడ్డూ శ్రార్ధకర్మల రోజు వెంకయ్య చౌదరికి అందించారు. శ్రార్ధకర్మల రోజు వేద ఆశీర్వచనం ఇవ్వడమేంటీ?. ఎప్పుడు ఎలా ఉండాలో.. ఏ వస్త్రం కప్పాలో కూడా బీఆర్ నాయుడికి తెలియదు. వధువు, విదవకు తేడా తెలియని వ్యక్తి బీఆర్ నాయుడు" అని భూమన అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ప్రసాదాల దిట్టం పెంచడం లేదని ఎల్లో మీడియాలోనే వార్త వచ్చింది. రియల్ ఎస్టేట్ పెంచుకోవడానికి స్వామివారిని వాడుకుంటున్నారు. జీ స్క్వేర్ రియల్ ఎస్టేట్ సంస్థపై తమిళనాడు బీజేపీ నేత అన్నామలై రభస చేశారు. మరి ఆ సంస్థలో బీఆర్ నాయుడు భాగస్వామిగా ఉన్నారా? శ్రీ వెంకటేశ్వర స్వామికి బీఆర్ నాయుడు ద్రోహం చేస్తున్నాడు. ఆలయ పవిత్రతతను ధ్వంసం చేస్తున్నారు. అర్హత లేనివారికి అధికారమిస్తే అర్థరాత్రి గొడుగు పట్టకోమన్నాడట.. అలా ఉంది బీఆర్ నాయుడి తీరు అని భూమన ఎద్దేవా చేశారు.

వైసీపీ పోరాటం వల్లే..

ఏపీలో అన్ని వైన్ షాపుల్లో దొరికేది కల్తీ మద్యమే కూటమి పాలనలో కల్తీ మద్యం ఏరులై పారుతోంది. టీడీపీ, జనసేన నేతలు ఈ దందాను నడిపిస్తున్నారు. నకిలీ మద్యాన్ని టీడీపీ నేతలు పల్లెపల్లెకూ పంపించారు. ప్రతిచోటా ఏదో కుటీర పరిశ్రమలా.. నకిలీ మద్యం కోసం కేంద్రాలు ఏర్పాటు చేశారు. పైగా లిక్కర్ కేసు అంటూ మాపై అసత్య ప్రచారం చేశారు. మా నేతలను జైల్లో పెట్టారు. చివరకు మా పోరాటం వల్లే ములకలచెరువు మద్యం ఇష్యూ బయటపడింది అని భూమన అన్నారు.

## రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటాం

రైతులు వాటిని నేలపాలు చేశారు.తాము తీవ్రంగా నష్టపోయాని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రభుత్వానికి తెలియడంతో స్పందించింది. టమోటా ధరలపై మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాప్తాడు మార్కెట్‌లో టమోటా ధరలు గరిష్టంగా రూ.18 కాగా కనిష్ఠంగా రూ.9, మోడల్ ధర రూ.12గా ఉన్నాయని తెలిపారు. 30 నుంచి 40 మెట్రిక్ టన్నులు మించి పత్తికొండ మార్కెట్ సరుకు రాదని, దసరా సెలవులు కావడంతో మరొక 10 టన్నులు అదనంగా చేరుకుందని చెప్పారు.. రోడ్లపై 2వ గ్రేడ్ క్వాలిటీ టమాటాలు వేసి గందరగోళం సృష్టించారని స్పష్టం చేశారు. ఇప్పటివరకు 10 మెట్రిక్ టన్నుల టమోటాలను వివిధ రైతు బజార్లకు పంపించామని చెప్పారు. ఈ రోజు పత్తికొండ మార్కెట్‌లో టమోటాలు సేకరించి చిత్తూరు ప్రాసెసింగ్ యూనిట్‌కి 10 మెట్రిక్ టన్నులు, రైతు బజార్లకు 15 మెట్రిక్ టన్నులు పంపిస్తామని తెలిపారు."తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలకు సరుకు ఎగుమతి వర్షాల వల్ల తగ్గింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో టమాటా అమ్మకాలు మందగించాయి. ఆదివారం రాప్తాడు మార్కెట్‌కి 3000 మెట్రిక్ టన్నులు రాగా అందులో కేజీ టమోటా గరిష్టంగా 18 రూ, కనిష్టంగా రూ. 9 జరిగింది. టమోటాలకు ట్రెండింగ్ ధరను బట్టి ప్రస్తుతం మంచి ధర లభిస్తుంది. ఏమైనా సమస్యలు తలెత్తితే రైతులను ఆదుకుంటాం." అని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.

## సుప్రీంకోర్టు తీర్పు శుభపరిణామం

మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..'సుప్రీంకోర్టు తీర్పు శుభ పరిణామం. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టులో వేసిన కేసును కోర్టు కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తాం. ఇప్పటికే ప్రభుత్వం మూడు చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసింది. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌లు రిజర్వేషన్ల అమలు కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఎనిమిదో తేదీన హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నాము. బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం అన్ని వర్గాలు ప్రభుత్వానికి సహకరించాలి' అని కోరారు.మరోవైపు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..'ప్రభుత్వం తరఫున బలమైన వాదనలు వినిపించాం. ఈ క్రమంలో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వేసిన పిటిషన్ కొట్టేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం. రిజర్వేషన్ల కోసం జీవో కూడా విడుదల చేశాం' అని చెప్పుకొచ్చారు.బీసీ రిజర్వేషన్ల పిటిషన్‌కు కొట్టివేస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల కాంగ్రెస్ నేతలు స్పందించారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందిస్తూ.. సుప్రీం తీర్పు శుభ పరిణామమన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీం కోర్టులో వేసిన కేసును కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తామని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసిందని తెలిపారు. 8వ తేదీన హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నామన్నారు.

## కాంగ్రెస్ పాలనతో విసిగిన జనం

కాంగ్రెస్ బాకీ కార్డుతో ప్రభుత్వాన్ని నిలదీయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలపై పెద్దమందడి బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. పదేండ్ల బీఆర్ఎస్ పాలనతో మురిసిపోయిన ప్రజలు.. రెండేళ్ల కాంగ్రెస్ విధ్వంస పాలన చూసి విసిగిపోయినట్టు తెలిపారు. ఆచరణ సాధ్యంకాని హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రజలను అరిగోస పెడుతున్నాడని విమర్శించారు. నియోజకవర్గంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి మాత్రమే కన్పిస్తున్నదని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కాగితాలకు పరిమితమైందని ధ్వజమెత్తారు.

## పాస్ పోర్టు కోసం కోర్టును ఆశ్రయించిన మిథున్ రెడ్డి

వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి తన పాస్‌పోర్ట్‌ను విడుదల చేయాలని కోరుతూ విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. న్యూయార్క్‌లో జరగనున్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాలకు హాజరయ్యేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) నుంచి ఆయన ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో, తన విదేశీ పర్యటనకు వీలుగా, సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్న పాస్‌పోర్ట్‌ను తిరిగి అప్పగించాలని ఆయన న్యాయస్థానాన్ని అభ్యర్థించారు.ఈ నెల 27వ తేదీ నుంచి 31 వరకు న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి సమావేశాలు జరగనున్నాయి. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉన్నందున, పాస్‌పోర్ట్ అత్యవసరమని మిథున్ రెడ్డి తరఫు న్యాయవాదులు కోర్టుకు విన్నవించారు.ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో మిథున్ రెడ్డి నాలుగో నిందితుడిగా (ఏ-4) ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ కేసులో భాగంగా సిట్ అధికారులు ఆయన పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు. సుమారు 71 రోజుల పాటు రిమాండ్‌లో ఉన్న ఆయనకు, సెప్టెంబర్ 29న ఏసీబీ కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ. 2 లక్షల చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని, వారానికి రెండుసార్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని న్యాయస్థానం షరతులు విధించింది.

## పారిశ్రామిక పార్కుల అభివృద్ధిలో భాగస్వాములు కండి

భాగస్వాములు కావాలని వారిని ఆహ్వానించారు.ముంబైలోని తాజ్ ల్యాండ్స్ హోటల్‌లో జరిగిన ఈ భేటీలో ఈఎస్ఆర్ గ్రూప్ ఇండియా ఇన్వెస్ట్‌మెంట్స్ హెడ్ సాదత్ షా, లీజింగ్ డైరెక్టర్ ప్రకృత్ మెహతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను లోకేశ్ వారికి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆమోదించిన 'ప్లగ్ అండ్ ప్లే ఇండస్ట్రియల్ పార్క్స్ పాలసీ 4.0' పెట్టుబడిదారులకు ఎంతో అనుకూలంగా ఉందని తెలిపారు. విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి కారిడార్లలో వెయ్యి ఎకరాలకు పైగా విస్తీర్ణంలో మెగా ఇండస్ట్రియల్ పార్కులను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని, ఏపీఐఐసీతో కలిసి ఈ పార్కుల నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన ఈఎస్ఆర్ గ్రూప్‌ను కోరారు.రాష్ట్రంలోని పోర్టులకు సమీపంలో 3 నుంచి 5 భారీ లాజిస్టిక్స్ పార్కులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోందని లోకేశ్ వెల్లడించారు. ముఖ్యంగా విశాఖపట్నం, కాకినాడ పోర్టుల వద్ద మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుకు ముందుకు రావాలని సూచించారు. దేశంలోనే 70 శాతం రొయ్యల ఉత్పత్తి ఏపీలోనే జరుగుతున్నందున, కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడులకు మంచి అవకాశాలు ఉన్నాయని ఆయన నొక్కి చెప్పారు. సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల కోసం కంటైనర్ ఫ్రైట్ స్టేషన్లు, గిడ్డంగుల నిర్మాణంలో కూడా పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి చేశారుఈఎస్ఆర్ గ్రూప్ ఆసియా-పసిఫిక్‌లో 154 బిలియన్ డాలర్ల ఆస్తులను, భారత్‌లో 1.7 బిలియన్ డాలర్ల ఆస్తులను నిర్వహిస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో పోర్టు ఆధారిత మౌలిక సదుపాయాల రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రపంచ వాణిజ్య దిగ్గజ సంస్థ ట్రాఫిగురాను ఆహ్వానించారు. నారా లోకేశ్ ప్రస్తుతం ముంబై పర్యటనలో ఉన్నారు. ఇందులో భాగంగా ఆయన లాజిస్టిక్స్, చమురు, ఖనిజాలు, ఆహార ఉత్పత్తుల ఎగుమతుల్లో పేరెన్నికగన్న ట్రాఫిగురా ఇండియా సీఈవో సచిన్ గుప్తాతో ప్రత్యేకంగా సమావేశమై రాష్ట్రంలోని అవకాశాలను వివరించారు.2024-25 ఆర్థిక సంవత్సరంలో 243.2 బిలియన్ డాలర్ల వ్యాపార కార్యకలాపాలు నిర్వహించిన ట్రాఫిగురా... ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ తో 1.4 బిలియన్ డాలర్ల విలువైన ఎల్ఎన్‌జీ సరఫరా ఒప్పందం చేసుకుంది. విశాఖపట్నం పోర్టు నుంచి బొగ్గు, జింక్, అల్యూమినియం వంటి వస్తువులను ఎగుమతి చేస్తోంది. ట్రాఫిగురా సంస్థ ఆయిల్, పెట్రోలియం ఉత్పత్తుల రవాణా, మెటల్, మినరల్స్, బల్క్ కమాడిటీస్ రవాణా, గ్యాస్, పవర్, రెన్యువబుల్ ఎనర్జీ, షిప్పింగ్, లాజిస్టిక్స్ రంగాల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ట్రాఫిగురా ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ ఉత్పత్తుల వాణిజ్యాన్ని విస్తరిస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో కోల్డ్ స్టోరేజి, ఎగుమతి మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా మంత్రి లోకేశ్ ఆహ్వానించారు. భారత్ లో ఏపీ ప్రధాన బియ్యం ఉత్పత్తిదారు మాత్రమే కాకుండా, దేశంమొత్తం మీద 70 శాతం రొయ్యలు ఏపీలోనే ఉత్పత్తి అవుతున్నాయని తెలిపారు. విశాఖపట్నం, కాకినాడ పోర్టుల్లో సరుకు నిల్వలకు అధునాతన వేర్ హౌసింగ్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ట్రాఫిగురా వర్గాలను కోరారు.పునరుత్పాదక ఇంధన రంగంలో దూసుకుపోతున్న ఏపీలో విద్యుత్ వాణిజ్యంలో భాగస్వామ్యం వహించాలని, కాకినాడ లేదా విశాఖపట్నంలో ఎల్ఎన్‌జీ రీగ్యాసిఫికేషన్ టెర్మినల్‌ను ఏర్పాటుచేసి గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తికి సహకారం అందించాలని కోరారు. విశాఖపట్నం పోర్టు నుంచి ఈ ఏడాది 82.62 మిలియన్ టన్నుల సరుకు రవాణా నమోదైన నేపథ్యంలో... విశాఖలో కమోడిటీ ట్రేడింగ్ డెస్క్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాల్సిందిగా మంత్రి లోకేశ్ విజ్ఞప్తిచేశారు.విచారణ జరుగుతున్నందున, అక్కడే తేల్చుకోవాలని పిటిషనర్‌కు స్పష్టం చేసింది.సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఢిల్లీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఈ తీర్పుపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే నిర్ణయానికి రాష్ట్ర శాసనసభ ఆమోదం ఉందని ఆయన గుర్తుచేశారు. కొందరు కావాలనే బీసీ రిజర్వేషన్ల అమలును అడ్డుకోవడానికి కోర్టులను ఆశ్రయిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడం హర్షణీయమని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను అమలు చేసి తీరుతామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది.ఓ వైపు హైకోర్టులో కేసు విచారణలో ఉండగా ఇక్కడకు ఎందుకు వచ్చారని ధర్మాసనం ప్రశ్నించింది. తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరించిందని పిటిషనర్ తరఫు లాయర్ కోర్టుకు తెలుపగా.. అక్కడ స్టే ఇవ్వడానికి నిరాకరిస్తే ఇక్కడకు వస్తారా..? అని న్యాయమూర్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసులో తెలంగాణ హైకోర్టునే ఆశ్రయించాలని పిటిషనర్ తరఫు లాయర్‌కు సుప్రీంకోర్టు సూచించింది.ఈ నేపథ్యంలోనే కోర్టు తీర్పుపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రియాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో బీసీ 42 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర చట్టసభల్లో ఆమోదం పొందాయని తెలిపారు. కానీ, కావాలనే కొందరు బీసీ రిజర్వేషన్ల అమలుకు సర్కార్ విడుదల చేసిన జీవోపై సుప్రీంకోర్టును ఆశ్రయించారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వేసిన కేసును డిస్మిస్ చేసినందుకు తాము సంతోషిస్తున్నామని కామెంట్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు లో పోరాడుతామని స్పష్టం చేశారు.

## అలా కొనసాగిస్తే.. శాశ్వతంగా కోల్పోవడానికి రెడీగా ఉండాల్సిందే

ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న తీవ్రమైన అన్యాయంపై స్పందిస్తూ.. తక్షణ చర్యలు తీసుకోవాలనే డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్ బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ఉదాసీనత, నిర్లక్ష్యం కారణంగా ఈ ఏడాది పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో తెలంగాణ విద్యార్థులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని తెలిపారు. మేనేజ్మెంట్ కోటా సీట్లలో స్థానిక రిజర్వేషన్ కల్పించకపోవడం వల్ల వందలాది తెలంగాణ విద్యార్థులు పీజీ సీట్లు కోల్పోతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మెడికల్ కళాశాలల్లో మొత్తం 1,801 పీజీ సీట్లు ఉన్నాయని.. వీటిలో 50 శాతం సీట్లు ఆల్ ఇండియా కోటా కింద వెళ్తాయని.. మిగిలిన 50 శాతం రాష్ట్ర కోటాలో ఉండే సీట్లలో 25 శాతం (సుమారు 450 సీట్లు) మేనేజ్‌మెంట్ కోటాగా ఉంటాయని తెలిపారు. అయితే.. ఈ సీట్లలో స్థానిక రిజర్వేషన్ అమలు చేయకపోవడంతో మొత్తం సీట్లు ఆల్ ఇండియా విద్యార్థులకు వెళ్లిపోతున్నాయని పేర్కొన్నారు.

ఏపీలో 85 శాతం లోకల్ రిజర్వేషన్

పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే మేనేజ్‌మెంట్ కోటా సీట్లలో 85 శాతం స్థానిక విద్యార్థులకే రిజర్వేషన్ కల్పిస్తూ, కేవలం 15 శాతం సీట్లు మాత్రమే నాన్ లోకల్ విద్యార్థులకు కేటాయించిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆ విధానంతో ఆ రాష్ట్ర విద్యార్థులకు పీజీ సీట్లలో పెద్దఎత్తున లాభం జరుగుతున్నదని తెలిపారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో, మన రాష్ట్ర విద్యార్థుల అవకాశాలను ఇతర రాష్ట్రాల విద్యార్థులు కొల్లగొడుతున్నారని ఆరోపించారు. దీని వల్ల 450 పీజీ సీట్లు మొత్తం ఆల్ ఇండియా కోటాకు వెళ్లిపోతున్నాయని తెలిపారు. ఏపీ తరహాలో రిజర్వేషన్ కల్పిస్తే, ఈ 450 సీట్లలో 68 సీట్లు మాత్రమే ఆల్ ఇండియా కోటాకు వెళ్తాయని.. మిగిలిన 382 సీట్లు తెలంగాణ విద్యార్థులకు లభిస్తాయని.. కానీ ఈ రిజర్వేషన్ లేకుండా ప్రవేశాల ప్రక్రియ కొనసాగిస్తే, 382 పీజీ సీట్లు తెలంగాణ విద్యార్థులు శాశ్వతంగా కోల్పోవాల్సి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో వరద బాధితులకు సహాయం అందించడంలో రేవంత్ రెడ్డి సర్కారు విఫలమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కామారెడ్డి, మెదక్ జిల్లాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం పర్యటించి నెల రోజులు గడుస్తున్నా బాధితులకు నయా పైసా కూడా సహాయం అందలేదన్నారు. హరీశ్‌రావు ఆదివారం కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలంలో మంజీరా వరద ముంపునకు గురైన వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వరదలతో కామారెడ్డి జిల్లాలో వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, వందలాది ఇళు కూలిపోయాయన్నారు. జిల్లా అధికారులు సర్వే చేసి వరదల వల్ల రూ.344 కోట్ల నష్టం వాటిల్లిందని ప్రభుత్వానికి నివేదికలు సమర్పించినా 34 రూపాయలు కూడా జిల్లాకు విడుదల కాలేదని విమర్శించారు. బాధిత రైతులకు తక్షణమే ఎకరాకు రూ.25 వేల సహాయం అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క సైతం జిల్లావైపు కన్నెత్తి చూడడం లేదన్నారు. జిల్లాలో కోతకు గురైన రోడ్లు, గండ్లు పడిన కాల్వలు, చెరువుల మరమ్మతు పనులను కూడా ప్రారంభించలేదని చెప్పారు. రేవంత్ రెడ్డి సర్కార్‌లో భూముల ధరలు తగ్గాయి కానీ మద్యం ధరలు, ఆర్టీసీ చార్జీలు పెంచి సామాన్యులపై భారం మోపుతున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడిగేందుకు వస్తే హామీలపై నిలదీయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ మెజారిటీ సీట్లు గెలుచుకుంటుందన్నారు. ఎక్కడైనా బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే ఒక్కొక్కరి సంగతి చూస్తామని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. తెలంగాణలో బీజేపీ పని అయిపోయిందని, అది పేదల పార్టీ కాదని, ధనవంతుల పార్టీ అని విమర్శించారు. రాష్ట్రంలో వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లినా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు కేంద్ర నిధులు తేవడం లేదని ప్రశ్నించారు. రైల్వే ప్రాజెక్టులకు సహా తెలంగాణకు నిధుల కేటాయింపులో మోదీ సర్కారు వివక్ష చూపుతున్నా రేవంత్ ప్రభుత్వం గట్టిగా నిలదీయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీకి 100 సీట్లు ఖాయమన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. ఓపికతో పని చేస్తే మన ప్రభుత్వమే వస్తుందంటూ కార్యకర్తలకు హితబోధ చేశారు.

## నేను ఓడిపోయినప్పుడు ఆయన నాకు అండగా నిలబడ్డారు

'బలంగా ఉండు, మంచి రోజులు వస్తాయి' అని తన భుజం తట్టి ధైర్యం చెప్పిన వ్యక్తి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి. గోపాల గౌడ అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తు చేసుకున్నారు. కర్ణాటకలోని చిక్కబళ్లాపూర్ జిల్లా చింతామణిలో జరిగిన జస్టిస్ వి. గోపాల గౌడ అమృత మహోత్సవంలో పవన్ కల్యాణ్ పాల్గొని ప్రసంగించారు. జస్టిస్ గోపాల గౌడ కేవలం మాజీ న్యాయమూర్తి మాత్రమే కాదని, పాలకుల తప్పులను, రాజ్యాంగ ఉల్లంఘనలను నిర్భయంగా ప్రశ్నించే ఒక నిత్య పోరాట యోధుడని ఆయన కొనియాడారు.జనసేన పార్టీ సిద్ధాంతాలను, విలువలను జస్టిస్ గోపాల గౌడ ఎంతగానో గౌరవిస్తారని పవన్ తెలిపారు. గతంలో భూసేకరణ చట్టం, నల్లమల యురేనియం తవ్వకాలు వంటి అంశాలపై జనసేన చేసిన పోరాటాల్లో ఆయన పాల్గొని దిశానిర్దేశం చేశారని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తే తమ పోరాటానికి బలమైందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మూడు రాజధానుల ఆలోచనపై కూడా ఆయన న్యాయపరమైన అంశాలను నిక్కచ్చిగా వివరించారని చెప్పారు.కార్మికుడికి ఉద్యోగం అంటే కేవలం జీతం కాదని, అది అతని గౌరవం, భద్రత అని చాటిచెప్పిన మహనీయుడు జస్టిస్ గోపాల గౌడ అని పవన్ ప్రశంసించారు. అక్రమంగా తొలగించిన కార్మికుడికి పరిహారం కాకుండా, తిరిగి ఉద్యోగం కల్పించాలని హైకోర్టు తీర్పును తోసిపుచ్చుతూ ఆయన ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా గుర్తు చేశారు.తాను ఉపముఖ్యమంత్రి అయిన తర్వాత జస్టిస్ గోపాల గౌడ ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారని పవన్ వెల్లడించారు. ఆయన వంటి మహానుభావుల సహకారం, పరిచయం జనసేన పార్టీకి, రాబోయే తరాల భవిష్యత్తుకు పెద్ద అండ అని పేర్కొన్నారు. నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌ను నేడు విచారించనుంది.ఈ నేపథ్యంలో తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ మీడియాతో కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే తర్వాత, తాము క్యాబినెట్ ఆమోదం పొంది, దానిని సభలో ప్రవేశపెట్టాము. ఆపై బీసీ బిల్లును రూపొందించి.. దానిని చట్టంగా రూపొందించి గవర్నర్‌కు పంపాము. గవర్నర్ దానిని రాష్ట్రపతికి పంపారు.రాష్ట్రపతి వద్దకు బీసీ బిల్లు వెళ్లి.. నాలుగైదు నెలలు అయింది. మేము తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కుల సర్వే నిర్వహించాము. అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీలో ఏకగ్రీవంగా దీనిని ఆమోదించాయి. దీనిని ఆపాలని కొంతమంది వ్యక్తులు హైకోర్టులో కేసు వేశారు. హైకోర్టులో విచారణ జరిగింది. 8వ తేదీకి వాయిదా పడింది. కేసు అక్కడే ఉండగా, కొందరు సుప్రీంకోర్టు తలుపులు తట్టి బీసీ బిల్లుకు వ్యతిరేకంగా పని చేయడానికి ప్రయత్నిస్తున్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టులో మాకు న్యాయం జరుగుతుంది. తెలంగాణలో 42% రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు జరుగుతాయని మేము ఆశిస్తున్నాము.." అని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.హుస్నాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శివాలయం వద్ద జరుగుతున్న శమీ పూజలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆపై ఇటీవల గ్రూప్‌లో ఉద్యోగాలు సాధించిన ముగ్గురు అభ్యర్థులను మంత్రి పొన్నం ప్రభాకర్ సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి జరుపుకుంటామన్నారు. 'చెడుపై మంచి గెలవాలి.. మీ అందరికీ శుభం కలగాలి' అని ఆకాంక్షించారు.హుస్నాబాద్‌మంచి వర్షాలతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ప్రజలు ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని చెబుతూ.. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ తెలియజేశారు.

## తలదించుకుంటా.. నేరాలపై లెక్కలు తేల్చండి

విరుచుకుపడ్డారు. తమ ఐదేళ్ల పాలనతో పోలిస్తే, కూటమి ఏడాదిన్నర పాలనలోనే రాష్ట్రంలో నేరాలు, హత్యలు, అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోయాయని ఆయన ఆరోపించారు. విశాఖలో మీడియాతో ఆయన మాట్లాడుతూ, నేరాల సంఖ్యపై చర్చకు రావాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. "మా ఐదేళ్ల పాలన కంటే, కూటమి ఏడాదిన్నర పాలనలో తక్కువ నేరాలు జరిగాయని నిరూపిస్తే నేను తలదించుకుంటాను" అని ఆయన వ్యాఖ్యానించారు.కూటమి ప్రభుత్వం జగన్ ఫోబియాతో బాధపడుతోందని బొత్స ఎద్దేవా చేశారు. "ఇంకా ఎన్ని రోజులు జగన్ పేరు చెప్పుకొని బతుకుతారు?" అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని, దీనికి కురుపాంలో 39 మంది విద్యార్థులు పచ్చకామెర్ల బారిన పడి ఇద్దరు మరణించడమే నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు వైద్యం అందించే మెడికల్ కాలేజీల ఏర్పాటును ప్రైవేటీకరించడం దుర్మార్గమైన చర్య అని, పేదవాడి ఆరోగ్యం విషయంలో తమ పార్టీ రాజీపడదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజుపై బొత్స తీవ్ర వ్యక్తిగత విమర్శలు చేశారు. ఆయనకు అహంకారం ఎక్కువని, అది ఆయన 'జెనెటిక్ ప్రాబ్లమ్' అని వ్యాఖ్యానించారు. సింహాచలంలో ఆరుగురు భక్తులు మరణిస్తే కనీసం పరామర్శించని ఆయన గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని అన్నారు. అమ్మవారి పండుగను రాజకీయం చేయడం తగదని హితవు పలికిన బొత్స... కిమిడి నాగార్జున చరిత్ర చెబితే టీడీపీనే ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తుందని వ్యాఖ్యానించారు. రాబోయే కాలంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ఉద్యమిస్తామని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్సార్‌సీపీ నేతల విస్తృతస్థాయి సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మండలిలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణపై చర్చించాలని పట్టుబట్టామని.. ప్రజా సంక్షేమమే తమ అజెండా అన్నారు. ప్రజా సంక్షేమంపై తాము రాజీపడేది లేదని స్పష్టం చేశారు."మెడికల్ కాలేజీల ఏర్పాటు పేదవారి వైద్యానికి సంబంధించినది. మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నాం. పేదవాడి ఆరోగ్య విషయంలో రాజీపడం. కూటమి ప్రభుత్వానికి జగన్ ఫోబియా పట్టుకుంది. ఇంకా ఎన్ని రోజులు జగన్ పేరు చెబుతూ బతుకుతారు. కురుపాంలో 39 మంది విద్యార్థులు పచ్చ కామెర్లతో బాధపడుతున్నారు. అందులో ఇద్దరూ మరణించారు. కూటమి ప్రభుత్వానికి పర్యవేక్షణ కొరవడింది.అశోక్ గజపతిరాజు జెనెటిక్ ప్రాబ్లంతో బాధపడుతున్నారుకనీసం అశోక్ గజపతి రాజు పరామర్శించారా? ఆయన గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది.

## ఆటో డ్రైవర్లకు చంద్రబాబు చేసింది ఘరానా మోసం

ఏ పథకం అమలు చేసినా సగం సగమే. అన్నింటా కోతలే. నేడు ఆటో డ్రైవర్ అన్నలకు చంద్రబాబు గారు చేసింది ఘరానా మోసం. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఎన్నికల్లో ఊదర గొట్టిన ప్రసంగాలకు, అమలు చేసిన ఆటో డ్రైవర్ల సేవలో 15 వేల పథకానికి పొంతనే లేదు. ఖాకీ చొక్కాలు వేసుకుని, ఆటోల్లో తిరిగినట్లు ఫొటోలకు పోజులిచ్చి, వారి కుటుంబాలను ఉద్ధరించినట్లు కాకమ్మ కబుర్లు చెప్పి, డ్రైవర్ అన్నలకు మసి పూసి మారేడుకాయ చేశారు. ఆటో డ్రైవర్లను మోసగించడంలో గత వైసీపీ ప్రభుత్వానికి, నేడు కూటమి ప్రభుత్వానికి తేడా లేదు. ఇద్దరూ దొందు దొందే. రాష్ట్రంలో బ్యాడ్జి కలిగిన ప్రతి డ్రైవర్ కి ఏటా 15 వేలు ఇస్తాం అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఓనర్ కం డ్రైవర్ కింద 2.60 లక్షల మందికి మాత్రమే వాహన మిత్ర ఇచ్చిందని నాడు మీరు ఎద్దేవా చేశారు. 13 లక్షల మంది ఆటో డ్రైవర్లు ఉంటే 10 శాతం మందికి కూడా పథకం దక్కలేదని మండిపడ్డారు. అర్హతలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని హామీలు ఇచ్చారు. అన్ని మాటలు చెప్పి 15 వేల పథకాన్ని కేవలం 2.90 లక్షల మందికే ఎలా ఇచ్చారు చంద్రబాబు గారూ? రాష్ట్రంలో బ్యాడ్జి కలిగిన డ్రైవర్ల సంఖ్య %=నా% లెక్కల ప్రకారం సుమారు 15 లక్షలు. పోనీ మీ లెక్క ప్రకారం 13 లక్షల మంది బ్యాడ్జి కలిగిన వారికి కాకుండా మీరు కూడా 10 శాతం మందికే ఎలా ఇచ్చారు? మీరు సైతం ఓనర్ కం డ్రైవర్ విధానాన్ని ఎందుకు ఎంచుకున్నారు ? ఆటో తోలుకొని బ్రతికే వారిని ఎలా విస్మరించారు? పథకంలో కోత పెట్టేందుకు 18 నిబంధనలు ఎందుకు పెట్టారు? గత ప్రభుత్వం ఇచ్చిన దాంట్లో 30 వేల మందికి అదనంగా ఇచ్చిన మీరు 13 లక్షల ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఉద్ధరించినట్లా?ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 13 లక్షల మంది డ్రైవర్లకు పథకాన్ని వర్తింపజేయండి. అందరికి 15 వేల చొప్పున అకౌంట్లలో వేయండి. ట్యాక్సీ డ్రైవర్లకు, హెవీ వెహికల్ లైసెన్స్ కలిగిన ప్రతి ఒక్క డ్రైవర్ కి కూడా 15 వేలు ఇవ్వండి. అన్ని వర్గాల డ్రైవర్లతో కూడిన సాధికార సంస్థను ఏర్పాటు చేయండి" అని షర్మిల తన ప్రకటనలో పేర్కొన్నారు.లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ అమలుకు పార్టీ సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఎంపీలు, ఎమ్మెల్యేలకు జిల్లాల బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అధ్యక్షతన ఆదివారం రాష్ట్ర పదాధికారుల సమావేశం జరిగింది. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ సమావేశానికి హాజరయ్యారు. మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ప్రచార వ్యూహం అమలు చేయాలని.. అందరూ కలిసి పనిచేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ.. కలిసికట్టుగా పనిచేసి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదామన్నారు.

# బియ్యపు మధుసూదన్ రెడ్డి వివాహ వార్షికోత్సవ వేడుకలు

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు :
(రిపోర్టర్– మునిరత్నం)

శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతుల 30వ వివాహ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు శ్రీ అర్ధనారీశ్వర స్వామి వారి అభిషేక సేవలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు, పేదలకు దంపతులు తమ చేతుల మీదుగా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వివాహ మహోత్సవ వేడుకలో శ్రీకాళహస్తి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారు మాజీ ఎమ్మెల్యే దంపతులతో కేక్ కటింగ్ చేయించి, వారికి పూల దండలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు మాజీ శాసన సభ్యులు దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, పగడాల రాజు, కోవి చంద్రయ్య నాయుడు, రేణిగుంట టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్, మున్నా రాయల్, ఉత్తరాజి శరవణ కుమార్, బుల్లెట్ జయశ్యామ్ రాయల్, రామచంద్ర రెడ్డి, కంట ఉదయ్ కుమార్, శ్రీవారి సురేష్, శివ కుమార్ యాదవ్, పంతులు, పసల సురేష్, పులి రామచంద్ర, మధు రెడ్డి, ముని కృష్ణ రెడ్డి, ముని రెడ్డి, కోలూరు హరి నాయుడు, లీలా, సెన్సీర్ కుప్పం శేఖర్, పత్తిమని, ఫజల్, మొగరాల గణేష్, ఆశ కిరణ్, పెరుమాళ్ చౌదరి, ప్రసాద్, అప్పిని సుధాకర్, ముద్దుమూడి రవి, తుకివాకం ముని, బాబు, వెంకటేశ్వర్లు నాయుడు, బావాజీ, జై కృష్ణారెడ్డి, సతీష్, యాకూబ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ కి ఘన స్వాగతం పలికిన కొట్టే సాయి

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
(రిపోర్టర్ మునిరత్నం)



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని చిక్కబల్లాపూర్ జిల్లా, చింతామణి పట్టణంలో జరగనున్న జస్టిస్ వి. గోపాల గౌడ్ అమృత మహోత్సవ కార్యక్రమం లో పాల్గొనడానికి బెంగళూరులోని హెచ్.ఏ.ఎల్. విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రిని శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ గా నియమితులైన, జనసేన పార్టీకి చెందిన కొట్టే సాయి ప్రసాద్ గారు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన పవన్ కళ్యాణ్ గారికి శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు.

# శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ ద్వారా ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమం

– నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: (రిపోర్టర్ – మునిరత్నం)

AICC పిలుపుమేరకు PCC అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి గారు మరియు డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆదేశాలతో శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమం పై ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమం శ్రీకాళహస్తి పట్టణం బృందావన కాలనీ నందు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించినటువంటి ఓటు హక్కును ఈరోజు ప్రజలు వినియోగించు కోలేకపోతున్నారని ప్రజలు ఓటు హక్కు ద్వారా వారి అభిమతంతో ప్రభుత్వాలు ఏర్పడే పరిస్థితిలు లేవని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఓట్ చొర్ గద్దిచోడ్ ద్వారా ప్రజల ను చైతన్యపరచి వారి అభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమం ను రాబోవు రోజుల్లో మరింత విస్తృతంగా చేపడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, స్వామినాథన్, అరుణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు



# నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల గారిని

కావలి : గాయత్రి వార్తలు



కిషోర్ రిపోర్టర్ దాసరి

కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.. కావలి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు..

# శ్రీకాళహస్తీశ్వర గుడికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు:
(రిపోర్టర్ – మునిరత్నం)

శ్రీకాళహస్తీశ్వర స్వామి వార్ల దర్శనార్థం శ్రీకాళహస్తి కి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సమేతంగా చేయడం జరిగినది. ముందుగా శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరూ తారక శ్రీనివాసులు తదితరులు దక్షిణ గోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక రాహు–కేతు పూజ, దర్శనం పూర్తయిన తరువాత వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే శ్రీకాళహస్తికి ప్రఖ్యాతిగాంచిన కలంకారి కండువాను, స్వామి అమ్మవార్ల కలంకారి చిత్రపటాన్ని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష, లోకేష్ యాదవ్, మున్నా రాయల్, ఉత్తరాజి శరవణ కుమార్, బుల్లెట్ జై శ్యామ్ రాయల్, కంఠా ఉదయ్ కుమార్, ముత్తు, కంచి గురవయ్య, మొద్దుమూడి రవి, చుక్కల కిరణ్, శివ, సూర్య, సతీష్, రాము, దినేష్, యాకూబ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కచ్చిరి మిట్ట 20వ వార్డులో చంద్రబాబును లోకేష్ కావ్య చిత్రపటాలకు కు పాలాభిషేకం




కావలి గాయత్రి వార్తలు:

కావలి పట్టణంలో సోమవారం 20వ వార్డు నందు సచివాలయం వద్ద ఆటో కార్మికుల ఇబ్బందులు తెలుసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటో వాలాలతో అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి వారి అకౌంట్లో 15000 రూపాయలు జమ చేసిన సందర్భంగా కచ్చిరమిట్లో సుమారు 19 ఆటోల తో జీవనం సాగిస్తున్న వారికి 15000 రూపాయలు జమ కావడంతో వాళ్ల కుటుంబాలు సంతోషం వ్యక్తం చేశాయి. అందుకని వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు తిరువీధి ప్రసాదు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి లోకేష్ మరియు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, మా కుటుంబాల అవసరతలు గమనించి ఆర్థిక సహాయని అందించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బీఆర్ఎస్ కా ఢోఖా కార్డ్ విడుదల

- కల్వకుంట్ల కుటుంబం ప్రజలను మోసం చేసింది
- ఎమ్మెల్యే నాగరాజు
- హన్మకొండ డిసిసి భవన్‌లో కాంగ్రెస్ మీడియా సమావేశం



గాయత్రి వార్తలు:

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన హన్మకొండ డిసిసి భవన్‌లో సోమవారం మీడియా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజీ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు 'బీఆర్ఎస్ కా ఢోఖా కార్డ్' ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన అన్నారు ం "దళితుడిని సీఎం చేస్తానని మాట ఇచ్చిన వ్యక్తి ఇప్పుడు ఫార్మ్‌హౌస్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు. టిల్లుగాడు మా నాన్న నదులకు నడక నేర్పిందంటున్నాడు. నిరుద్యోగుల భృతి, ఇంటికో ఉద్యోగం, విద్యార్థుల భవిష్యత్తు అన్నీ కల్వకుంట్ల కుటుంబం మోసం చేసిన వాగ్దానాలే. ఇప్పుడు నీతులు మాట్లాడే అర్హత వారికి లేదు." "మమ్మల్ని చార్ సౌ బీస్ అంటున్నారు, కానీ అసలు దకాయితులు వాళ్ల ఇంట్లోనే ఉన్నారు. లిక్కర్ స్కాంలో దొరికిన వారు కల్వకుంట్ల దొంగలు. టిల్లుగాడు ఆస్ట్రేలియాలో వెయ్యి ఎకరాలు కొన్నాడని సమాచారం ఉంది ం ఆ వివరాలు త్వరలో బయటపడతాయి," అని ఎమ్మెల్యే నాగరాజు తీవ్రంగా వ్యాఖ్యానించారు. తదుపరి మాట్లాడుతూ ఆయన, "రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ కార్యకర్తలు సోషల్ మీడియా ద్వారా బీఆర్ఎస్ కా ఢోఖా కార్డ్ ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించాలి," అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్ స్థాయి కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పెళ్లిరోజు సందర్భంగా సేవా కార్యక్రమం

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
(రిపోర్టర్ – మునిరత్నం)




శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా, వారిపై ఉన్న అభిమానం వ్యక్తం చేస్తూ చిత్తూరు జిల్లా వై.ఎస్.ఆర్.సి.పి. జిల్లా బీసీ సెల్ కార్యదర్శి జీ. విజయ్ కుమార్ రెడ్డి (B.M.R Soldier) వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రజలతో మమేకమై సేవ చేసిన తీరు, తనకు ఎంతో ప్రేరణనిచ్చిందని తెలిపారు. స్థానికులు కూడ ఆయన చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

# జోడీ కుదిరిందా?



'ఆజాద్' సినిమాతో ఈ ఏడాది ప్రారంభంలోనే ప్రేక్షకుల్ని అలరించింది రవీనా టాండన్ కుమార్తె రాషా థడానీ. ఈ చిత్రంతోనే సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ యువ కథానాయిక.. ఇప్పుడు తన తదుపరి సినిమా కోసం సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె, 'కిల్' ఫేమ్ లక్ష్యతో కలిసి ఓ చిత్రంలో నటిస్తుందట. దీనికి 'యాన్ యాక్షన్ హీరో' ఫేమ్ అనిరుధ్ అయ్యర్ దర్శకత్వం వహిస్తున్నట్లు సమాచారం. "ఓ సరికొత్త రొమాంటిక్ ప్రేమకథతో యాక్షన్ థ్రిల్లర్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇంకా పేరు ఖరారు కానీ ఈ ప్రాజెక్టుతో తొలిసారి తెరను పంచుకోబోతున్న రాషా, లక్ష్య జోడీ ఆకట్టుకునేలా ఉంటుంద"ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఇటీవలే 'ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' సిరీస్‌తో సందడి చేశారు లక్ష్య.



## భర్త మహాశయులకు విజ్ఞప్తి!

కథానాయకుడు రవితేజ.. దర్శకుడు కిశోర్ తిరుమల కలయికలో ఓ చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా స్పెయిన్‌లో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకునేందుకు సిద్ధమైంది. ఈ షెడ్యూల్‌లో భాగంగా కీలక సన్నివేశాలతో పాటు రెండు పాటల్ని తెరకెక్కించేందుకు ప్రణాళిక రచించారు. ఇప్పుడీ చిత్ర టైటిల్‌కు సంబంధించి ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. ఇన్నాళ్లు దీని కోసం 'అనార్కలి' అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం సాగగా.. ఇప్పుడు 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే పేరు వైపు చిత్ర బృందం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. త్వరలో ఓ ప్రత్యేక వీడియోతో ఈ టైటిల్‌పై స్పష్టత ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇది రవితేజ మార్క్ యాక్షన్, వినోదాల మేళవింపుతో సాగే కుటుంబ కథా చిత్రంగా ఉండనుంది. సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దీనికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.



## అలా వచ్చిన ఏ అవకాశాన్నీ తిరస్కరించను

వైవిధ్యమైన కథలు, సహజమైన నటనతో సినీప్రియుల మదిని దోచుకుంటుంది అందాల తార రుక్మిణీ వసంత్. అగ్రతారల సరసన అవకాశాల్ని అందుకుంటోన్న ఈ తార.. ప్రస్తుతం 'కాంతార: చాప్టర్ 1' సినిమాతో రిషబ్ శెట్టితో కలిసి థియేటర్లలో సందడి చేస్తోంది. విమర్శకుల ప్రశంసలు అందుకుంటోన్న ఈ చిత్రంలో యువరాణి కనకవతి పాత్రలో కనిపిస్తూ అలరిస్తుంది రుక్మిణి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె కొన్ని ఆసక్తికర సంగతుల్ని పంచుకుంది.

"నేను నటించిన 'సప్తసాగరాలు దాటి', 'ఏస్' చిత్రాలను రిషబ్ శెట్టి చూశారు. వాటి ప్రీమియర్స్‌కు వచ్చి నా నటనను మెచ్చుకున్నారు. ఆయన ప్రీమియర్స్ చూడడం వల్లే నాకు ఇందులో అవకాశం వచ్చిందని అనుకుంటున్నా. 'కాంతార' చిత్రబృందం ఫోన్ చేసి ఇందులో భాగం అవుతారా? అని అడిగినప్పుడు నా ఆనందాన్ని మాటల్లో వర్ణించలేను. ఇందులో నటిస్తానని కలలో కూడా ఊహించలేదు. ప్రస్తుతం ఈ సినిమాకు థియేటర్లలో ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రం నన్ను సవాలు చేయడమే కాకుండా.. భవిష్యత్తులో ఎలాంటి కథలు ఎంచుకోవాలో నేర్పించింది. రిషబ్ శెట్టి ఈ చిత్రానికి మూల స్తంభం".

**భిన్నమైన పాత్రలకే నా ప్రాధాన్యం**

"సప్తసాగరాలు దాటి' సినిమా నుంచి ఇప్పుడు వచ్చిన 'కాంతార: చాప్టర్ 1' వరకు నేను పోషించిన పాత్రలు అద్భుతమైనవి. కొన్ని సందర్భాల్లో చాలా మంది వెనక్కి తిరిగి చూసుకుంటే మీ ప్రయాణం ఎలా అనిపిస్తుందని అడుగుతుంటారు. కానీ ఇంకా నాకు ఆ సమయం రాలేదు. భవిష్యత్తులో వస్తుందని ఆశిస్తున్నా. ఇన్నేళ్ల నా సినీ ప్రయాణం గురించి చెప్పాలంటే విభిన్న రకాల పాత్రలను ఎంచుకోవడానికే ప్రయత్నించాను. వాటికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చా. ఎంపిక చేసుకున్న ప్రతి పాత్రకి నా వంతు కృషి చేసి.. ఫలితాన్ని ప్రేక్షకులకే వదిలేస్తా. నాలో ఉన్న ప్రతిభను గుర్తించి మంచి అవకాశాలు రావడం వల్లే.. సినీరంగంలో ఇంత దూరం వెళ్లగలిగాను".

**స్కూల్ సమయంలోనే**

"ప్రస్తుతం సినీతారలు భాషతో సంబంధం లేకుండా సినిమాల్ని ఎంచుకుంటున్నారు. నేను కూడా అదే బాటలో వెళ్తానని కచ్చితంగా చెప్పలేను. కానీ అవకాశాలు వస్తే.. అందమైన పాత్రలు లభిస్తే తప్పకుండా అంగీకరిస్తా. స్కూల్లో ఉన్నప్పటి నుంచే మలయాళ సినిమాలు చూసేదాన్ని. సహజత్వానికి చాలా దగ్గరగా ఉంటాయి. హిందీ, మలయాళం, తెలుగు, తమిళం ఇలా ఏ భాషలోనైనా ఒక రొమాంటిక్ కామెడీ చిత్రం చేయాలనే కోరిక ఉంది. ఇలాంటి ప్రాజెక్టుల కోసం ఎదురుచూస్తున్నా. త్వరలోనే నా కోరికలు నెరవేరుతాయని భావిస్తున్నా. నన్ను వెతుక్కుంటూ వచ్చిన అవకాశాలను అంగీకరిస్తాను.. తప్పా తిరస్కరించను".

**ఇవన్నీ తాత్కాలికం**

"ఈ మధ్య నన్ను క్రష్ లాంటి పదాలతో పిలుస్తున్నారని కొందరు చెప్పారు. ఇలాంటివి వినడానికి చాలా మధురంగా ఉంటాయి. కానీ వీటి గురించి ఎక్కువగా ఆలోచించను. ఎందుకంటే ఇవన్నీ తాత్కాలికమైనవి. కాలక్రమేణా అవి మారుతుంటాయి. ఒక్క విషయంలో మాత్రం చెప్పలేనంత సంతోషంగా ఉన్నా. అదేంటంటే.. నన్ను 'సప్తసాగరాలు దాటి'లోని ప్రియ పాత్రతో ప్రేక్షకులు పిలుస్తుంటారు. ఆ పాత్ర వారికి చాలా చేరువయ్యింది. మొదట్లో దీన్ని అభిమానులు ఎలా స్వీకరిస్తారో అని అనుకున్నా. కానీ ఇంత సింప్లిసిటీతో కూడిన పాత్రను కూడా సినీప్రియులు ఆదరించినందుకు ఆనందంగా ఉంది".



## నవ్వులు పంచే పురుషుడు

సప్తగిరి, పవన్ కల్యాణ్, కసిరెడ్డి రాజ్‌కుమార్ ప్రధాన పాత్రధారులుగా వీరు ఉలవల తెరకెక్కించిన చిత్రం 'పురుషః'. బత్తుల కోటేశ్వరరావు నిర్మించారు. వైష్ణవి కొక్కుర, విషిక, హాసిని సుధీర్, అనైరా గుప్తా కథానాయికలు. వెన్నెల కిశోర్, వీటీవీ గణేశ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయినట్లు చిత్ర బృందం ప్రకటించింది. "ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్వించే వినోదాత్మక చిత్రమిది. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం" అని దర్శక నిర్మాతలు తెలిపారు. ఈ సినిమాకి సంగీతం: శ్రవణ్ భరద్వాజ్.



## ప్రేమ.. సస్పెన్స్.. థ్రిల్

నాగ ప్రణవ్, కావేరి కర్ణిక, ఆద్య రెడ్డి ప్రధాన పాత్రధారులుగా నాగ రాజశేఖర్ రెడ్డి తెరకెక్కించిన చిత్రం 'ఓ చెలియా'. రూపశ్రీ కోవూరు నిర్మించారు. అజయ్ ఘోశ్ కీలక పాత్ర పోషించారు. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సినిమా త్వరలో థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే హీరో నవీన్ చంద్ర ఇటీవల ఈ చిత్ర గీతాన్ని విడుదల చేశారు. "కొంచెం కొంచెంగా" అంటూ సాగే ఈ పాటకు ఎంఎం కుమార్ స్వరాలందించగా.. సుధీర్ బగాడి సాహిత్యమందించారు. వాగ్దేవి, మనోజ్ ఆలపించారు. ఈ సందర్భంగా నవీన్ చంద్ర మాట్లాడుతూ.. "ప్రేమ, సస్పెన్స్, థ్రిల్.. ఇలా అన్ని అంశాల్ని కలగలిపి ఈ చిత్రం తెరకెక్కించినట్లు అర్థమవుతోంది. ఇది తప్పకుండా అందరికీ నచ్చేలా ఉంటుందని నమ్ముతున్నా" అన్నారు. ఈ సినిమాకి కూర్పు: ఉపేంద్ర, ఛాయాగ్రహణం: సురేశ్ బాలా.

## వాళ్ల ఘర్షణతో.. కాంతార కథ అప్పుడే పుట్టింది




రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార చాప్టర్ 1' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని సొంతం చేసుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రిషబ్ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 20 ఏళ్ల క్రితం తన గ్రామంలో జరిగిన ఓ ఘర్షణ నుంచి కాంతార కథ పుట్టిందని చెప్పారు. అందరూ ఈ సినిమా క్లైమాక్స్ గురించి మాట్లాడుకుంటున్నారని.. తాను కేవలం ఆ సన్నివేశాల విజువల్స్ మాత్రమే ఊహించుకున్నానని.. తన వెనక ఏదో శక్తి ఉండి వాటిని రాయించిందని నమ్ముతున్నట్లు తెలిపారు.

"ప్రేక్షకులు ఈ సినిమాను ఆదరిస్తారని తీసే సమయంలోనే అనిపించింది. ఇది అందరికీ కనెక్ట్ అయ్యే కథ. ఇలాంటివి ఎప్పుడూ ఆదరణను సొంతం చేసుకుంటాయనే నా నమ్మకం మరోసారి నిజమైంది. ఆలోచింపజేసే విషయం కథలో ఉంటే ప్రేక్షకులు కచ్చితంగా థియేటర్ వెలుపల కూడా దాని గురించి చర్చించుకుంటారు. మన కంటెంట్ సామాన్యుడికి కూడా అర్థమయ్యేలా తీయాలి. అలా తీయలేకపోతే అది ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితమవుతుంది"

"20 ఏళ్ల క్రితం మా గ్రామంలో జరిగిన ఓ సంఘటన కాంతార కథ రాయడానికి సాయపడింది. వ్యవసాయ భూమి కోసం ఒక అటవీ అధికారికి, రైతుకు మధ్య ఘర్షణ జరిగింది. దాన్ని నేను ఇద్దరు మనుషుల మధ్య ఘర్షణగా చూడలేదు.. ప్రకృతిని కాపాడే వారి మధ్య ఘర్షణగా చూశాను. ఈ అంశంతో కథ రాయాలని నిర్ణయించుకున్నాను. మన సంస్కృతి మొత్తం వ్యవసాయం చుట్టూ ఎలా తిరుగుతుందో ఆలోచించడం ప్రారంభించాను" అని తెలిపారు.

## గర్భిణుల హత్యలు



వజ్ర యోగి, శ్రేయ భర్తీ జంటగా సుధాకర్ పాణి తెరకెక్కించిన చిత్రం 'సి మంతం'. ప్రశాంత్ టాటా నిర్మించారు. ఈ చిత్ర టీజర్‌ను దర్శకుడు తేజ ఇటీవల విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "టీజర్ ఆసక్తిరేకెత్తించేలా ఉంది. బీజీఎం, విజువల్స్ చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. సినిమా విజయవంతమవ్వాలని కోరుకుంటున్నా" అన్నారు. "ఇదొక విభిన్నమైన క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్. గర్భిణీలపై జరిగే హత్యల నేపథ్యంలో సాగుతుంది" అని చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమాకి సంగీతం: ఎస్.సుహాస్.